# సూర్య

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

శుక్రవారం,26 జనవరి 2024 8పేజీలు


## ఓటు హక్కు వినియోగంతోనే సుపరిపాలన



**భీమవరం,మేజర్‌న్యూస్:** ఓటు హక్కు వినియోగంతో సుపరిపాలన సాధ్యంఅని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. గురువారం స్థానిక బివి రాజు కళాశాల నందు రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఓటు హక్కు అవగాహనపై ఏర్పాటుచేసినరంగవల్లులు విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం బీవీరాజ్ కళాశాల ప్రధాన ద్వారం నుండి ఆడిటోరియం వరకు పెద్ద ఎత్తున విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ప్రజలులతో నిర్వహించిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ ప్రశాంతి,భీమవరంఆర్డీవో Sకె.శ్రీని వాసులు రాజు పాల్గొన్నారు.అనంతరం కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి జ్యోతి ప్రజ్వలన చేసే ప్రారంభించారు. జాగృతి టీమ్ ఎలక్షన్‌థీమ్,జెలాస్యటీం జయహో, ఉదయ్ టీఇండియావాలే నృత్యప్రదర్శనలు ఆహుతలను విశేషంగా ఆకట్టుకున్నాయి.కేంద్ర ఎన్నికల సంఘం చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ ఓటు హక్కు వినియోగంపై సందేశాన్ని వర్చువల్‌గా అందరూ తిలకించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఈ పి.ప్రశాంతి

- తరువాయి 2లో..

### దగాకోరు వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు

# ప్రజలు సిద్ధం

### పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల





**ఏలూరు కార్పొరేషన్,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో దగాకోరు వైసిపి ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ బడేటి చంటి పేర్కొన్నారు. వైసిపిఓటమిఖాయమని తెలిపోవడంతో తీవ్ర నైరాశ్యంలో ఉన్న సీఎంజగన్మోహన్‌రెడ్డి బేల తనంతో మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వ ప్రజావ్యతిరేకవిధానాలనుప్రజలకు వివరించడంతో పాటూ వారి సమస్యలను తెలుసుకోవడమే లక్ష్యంగా టిడిపి ఇన్‌ఛార్జ్ బడేటి చంటి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర గురువారం ఏలూరు 28వ డివిజన్ బీడీకాలనీలో కొనసాగింది. ఈ సందర్భంగా బడేటి చంటికి ప్రజలు అపూర్వరీతిలో స్వాగతం పలికారు. ప్రతి ఇంటికీ వెళ్ళిన ఆయన వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రజలకు జరిగిన అన్యాయాలను వివరించారు.వారిసమస్యలుతెలుసుకున్నారు. టిడిపి-జనసేన కూటమి అధికారంలోకి రాగానే ప్రజా సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ టిడిపి-జనసేన కూటమి అధికారంలోకి రాగానే ఉచిత గ్యాస్ సిలిండర్లు,పిల్లల చదువు కోసం తల్లికి వందనం పథకంలో ప్రతి బిడ్డకి 15వేలు, ఆడబిడ్డ నిధి కింద 15 వందల రూపాయలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటివి అమలు చేయడం జరుగుతుందన్నారు.అలాగేఅన్నదాతపథకంలో రైతుకు ఏడాదికి20 వేల రూపాయల సాయం అందించనున్నట్లు చెప్పారు. ఇచ్చేదిగోరంతదోచుకునేది కొండం త అన్న చందంగా రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలన కొనసాగుతోందనిఆయన ఎద్దేవా చేశారు. గంజాయి, డ్రగ్స్, నాసిరకం మద్యానికి రాష్ట్రాన్ని అడ్డాగా మార్చివేశారని ఆరోపించారు.

- తరువాయి 2లో..

### చంద్రబాబు మళ్ళీ సీఎం అయితేనే రాష్ట్రాభివృద్ధి



తెలుగుదేశంనేత,కొవ్వలి ఫౌండేషన్ అధినేత కొవ్వలి యతిరాజా రామ్మోహన్ నాయుడు

(సెంటర్ స్ప్రెడ్‌లో)

## ఓటు వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

### జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఓటుహక్కును వినియోగించుకోవడం ప్రతీఒక్కపౌరుని బాధ్యతని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశపు హాలులో గురువారం జాతీయఓటర్లదినోత్సవ కార్యక్రమాన్ని జ్యోతిని వెలిగించి కలెక్టర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న

- తరువాయి 2లో..










# గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు పూర్తి

### జిల్లా కలెక్టర్ ప్రశాంతి



**భీమవరం,మేజర్‌న్యూస్:** భారత గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పూర్తి చేసామని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతిఅన్నారు.గురువారం స్థానిక కలెక్టరేటు మైదానంలో భారత గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. ఏర్పాట్లలో భాగంగా మూడు పెద్ద డయాస్‌లు, రెండుచిన్నడయాస్‌లు,ఒకగ్యాలరీ,14స్టాల్స్,వివిధశాఖలకు సంబంధించి10 శకటాలను ఏర్పాటు చేశామన్నారు. గణతంత్ర దినోత్సవం వేడుకల్లో ప్రోటోకాల్ అనుసరించి సీటింగు ఏర్పాట్లను, స్టేజీ ఏర్పాట్లు, త్రాగునీటి సరఫరా, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లను పటిష్టంగా ఏర్పాట్లు చేశామన్నారు. విద్యుత్తు సరఫరాలో ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని, సేఫ్ సైడ్‌గా జనరేటరు ఏర్పాటు చెయ్యాలని విద్యుత్తు శాఖ అధికారులను ఆదేశించామన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం, మాస్కులు, సానిటైజర్స్, ఓఅర్ యస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు, అంబులెన్స్ సేవలు సిద్దం చేశామన్నారు. వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేలా సమన్వయంతో పనిచేయాలని ఆమె కోరారు. వేడుకలలో భాగంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలను ప్రేక్షకులు వీక్షించేలా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశామన్నారు. వేడుకల్లో వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొననున్న దృష్ట్యా తగిన విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె అన్నారు. వేడుకలను ఎక్కువ మంది ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఏర్పాట్లు కట్టు దిట్టంగా ఉండాలని జిల్లాకలెక్టరు పి.ప్రశాంతి తెలిపారు.ఆమె వెంట ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# ఆడపిల్లలను రక్షించండి- చదువుచెప్పండి





### బేటీ బచావో-బేటీ పఢావో వర్క్‌షాప్‌లో జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి వెల్లడి

**ఏలూరు,మేజర్‌న్యూస్:** సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న అసమానతలు, వివక్ష పై ప్రజల్లో అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి తెలిపారు. గురువారం స్థానిక గిరిజన భవన్ లో బేటీ బచావో-బేటి పఢావో(ఆడపిల్లలను బతికిద్దాం- ఆడపిల్లలను చదివిద్దాం) వర్క్ షాప్ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈవర్క్‌షాప్‌ను జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్బంగా జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి మాట్లాడుతూ భారతదేశంలో బాలికల సంక్షేమం కోసం వారి చదువులకోసం భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన బేటీ బచావో-బేటీ పఢావో పథకంపై అవగాహన కల్పించాలన్నారు.

బాలికల సాధికారిత, సమాజంలో బాలికల సంరక్షణ హక్కులు, ఆరోగ్యం, విద్యా, భద్రత, సామాజిక ఎదుగుదల బాలికలకు బాలురతో సమాన హక్కులు, సమాన అవకాశాలు, బాలికలను గౌరవించడం,అన్ని రంగాల్లో బాలురతో సమాన అవకాశాలు ఇవ్వడం, ఆర్థిక సమానత్వం కల్పిన, సామాజిక భద్రత, బాల్యవివాహాలు మొదలగు అంశాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బాల్య వివాహం నుండి బాలికలకు విముక్తి కల్పించాలని ఆడపిల్లల అభివృద్ధికి వారి సాంఘీక ఆర్థిక వికాసం కోసం అందరూ పాటుపడాలని స్త్రీలు అక్షరాస్యత కలిగియుండాలని లైంగిక విక్షతకు గురవుతూ వారిని గుర్తించి వారికి మంచి భవిష్యత్ ఏర్పాటు చేయాలని అన్నారు. నేటి సమాజంలో మహిళలే పైచేయిగా ఉందని .విద్యలో ఉత్తీర్ణతలో బాలికలే ముందంజలోఉన్నారని,క్రీడలో,అలాగే ఆటో డ్రైవర్లగా మహిళలు రాణిస్తున్నారని తెలిపారు.గర్భంలో వున్న ఆడ శిశువుని అబార్షన్ చేయడంద్వారా ప్రతిఒక్కరూతప్పుచేస్తున్నారనిదీనిని అధికమిం చడానికి ప్రభుత్వ పరంగా స్కానింగ్ సెంటర్లలో లింగవివక్షతలేకుండా పురుష, మహిళ శిశువుల వివరాలను చెప్పకుండా చట్టం తీసుకువచ్చారని దీనిని అతిక్రమించిన వారిని చట్టప్రకారం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రతి పాఠశాలలో ఏర్పాటుచేసే బేటి బచావో-బేటీ పఢావో, బాల్యవివాహాలు అరికడదాం అవగాహన కార్యక్రమం బోర్డులను జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి ఆవిష్కరించారు. అలాగే బాల్యవివాహాల నిరోధించడానికి ప్రతి ఇంటికి బాల్యవివాహాల స్టిక్కర్లను అంటించడానికి సిద్ధం చేసిన స్టిక్కర్లను జాయింట్ కలెక్టర్ విడుదల చేశారు. భేటీ బచావో -బేటి పడావో పై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి పద్మావతి, డిఆర్డిఏ పిడి డా.ఆర్.విజయ రాజు, డిఇఓశ్యామ్ సుందర్, జిల్లా బాలల సంరక్షణ అధికారి సిహెచ్ సూర్యచక్రవేణి, బాలల రక్షణాధికారి ఆర్.రాజేష్, శిశుగృహ మేనేజరు భార్గవి, సిడిపివోలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏటిగట్టు పనుల్లో అవినీతి తెల్చకపోతే నిరాహారదీక్ష

### - మాజీ ఎమ్మెల్యే బండారు



**నరసాపురం, మేజర్‌న్యూస్ :**పొన్నపల్లిలో జరుగుతున్న ఏటిగట్టు పనులను గురువారంమాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు పరిశీలించారు.ఈ సందర్భంగా బండారు మాధవ నాయుడు మాట్లాడుతూ చీఫ్ విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు ఏటిగట్టు పనులను బినామీ కాంట్రాక్టర్ పేరుతో నిర్వహిస్తూ రూ.కోట్లు అవినీతికి పాల్పడరన్నారు. ఇప్పటికే నాణ్యత లేకుండా పనులు చేస్తూనే, పైగా ఎమ్మెల్యే ఇంజనీర్ గా భావిస్తూ ఇలా జారిపోతు ఉంటుంది అంటే దీని అర్థం ఏమిటని అన్నారు. ఎమ్మెల్యే ఏటిగట్టు పనులు అంచనాలనుఇంకాపెంచి ఏటీఎం లా ఉపయోగించు కుంటున్నారని అన్నారు. ఏటిగట్టు పనుల్లో నాణ్యత లేదని ఆరు నెలలు క్రితం అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఈ విషయం పై అధికారులు వ్యంగ్యంగా మాట్లాడారన్నారు. రూ.26.32 కోట్ల తో చేపట్టిన ఏటిగట్టు మరమ్మతుల పనులు మొదలు పెట్టిన ఆరు నెలలోనే నాణ్యత లోపంతో గోదావరి పాలు అయ్యిందన్నారు. పనులు జరుగుతుండగానే ఫౌండేషన్ లో నాసిరకంరాళ్లువాడటం,నాణ్యతలోపంతో ఏటిగట్టు జారిపోయింద న్నారు. ఏటిగట్టుపనుల్లో అవినీతి జరిగిందనివిజిలెన్స్,ఉన్నత అధికారులకు వరకు పిర్యాదు చేసిన ఏఒక్క ఉన్నతాధికారి కూడా పట్టించుకోలేదంటే చీఫ్ విప్ ముదునూరి ప్రమేయం ఏమేరకుఉందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. నాణ్యత లోపంపైపనులలో అవినీతి ని నిలదీయకుండా ఎమ్మెల్యే ప్రసాదరాజుకు అధికారులువత్తాసుపలుకుతున్నారన్నారు. పనుల్లో జరిగిన అవినీతి, నాణ్యత లోపం తేల్చకుండా పనులు చేస్తూ మరోసారి అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఏటి గట్టు పనుల నాణ్యత లోపం పై విజిలెన్స్ ఉన్నత అధికారులు స్పందించక పోతే ఫిబ్రవరి ఒకటి నుండి ఏటిగట్టు పనులులో జరిగిన అవినీతి పై ఉద్యమిస్తాం అని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు అన్నారు.

## టైలర్స్ సంఘ భవనం పూర్తి చేయించే బాధ్యత నాది - ఎమ్మెల్యే నిమ్మల



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** సమాజంలో గౌరవప్రదమైన వృత్తిలో జీవనం సాగించేటైలర్స్ సంఘ సామాజిక భవనం ను సుందరంగా అధునాతన సౌకర్యాలతో పూర్తి చేయించే బాధ్యత నాది అని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. స్థానిక 25వ వార్డులో గురువారం అసంపూర్తి దశలో నిలిచిన టైలర్స్ సామాజిక భవనం నకు ఎంపీ నిధులు రూ. 15 లక్షలతో చేపట్టే పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ టైలర్స్ తమ సొంత నిధులతో నిర్మించుకున్న సంఘ భవనం అసంపూర్తి దశలో నిలిచిపోవడంతో గత టీడీపీ ప్రభుత్వంలో బీసీ కార్పొరేషన్ నుంచి రూ 10 లక్షలు మంజూరు చేయించాను అన్నారు. దురదృష్టవశాత్తు ప్రభుత్వం మారడంతో ఆ నిధులనురద్దుచేసింది అన్నారు. ఈ దశలో ప్రహరీ గోడను నా సొంత నిధులతోనిర్మింప చేయడం జరిగిందని ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు.అధికారంలేకపోయినాఎంపీ కనుమూరి రఘురామ కృష్ణంరాజును ఎంపీ నిధులు ఇమ్మని కోరగా రూ15 లక్షలు ఇచ్చారని,అందుకు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.ఈ నిధులతో అసంపూర్తిగా నిలిచిన సామాజిక భవనంఅధునాతన సౌకర్యాలతో పూర్తయ్యేలా చూస్తాను అన్నారు.రాబోయే టిడిపి జనసేన కూటమి ప్రభుత్వంలో మొదటి అంతస్తు నిర్మాణం జరిగేలా అవసరమైన నిధులు ఇచ్చే బాధ్యత నాదని ఎమ్మెల్యే రామానాయుడు హామీ ఇచ్చారు. పాలకొల్లులోనిటైలర్స్‌తోమంచి సంబంధాలు ఉన్నాయని, మీరంటే మంచి అభిమానం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ సంఘం అధ్యక్షుడు గుమ్మల్ల సత్యనారాయణ,వైస్ ప్రెసిడెంట్ పాలకొలన రామలింగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మేకా వీర వెంకట సత్యనారాయణ,జాయింట్ సెక్రటరీ ఖండాపు రాజారావు అలాగే పట్టణటిడిపిఅధ్యక్షులుగండేటి వెంకటేశ్వరరావు, పెచ్చెట్టి బాబు, మహమ్మద్ జానీ, బోనం మునసబు, కొలుకులురి జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



**ముసునూరు,మేజర్‌న్యూస్:** ముసునూరు తహాసిల్దార్ కార్యాలయ ఆవరణలో 14వజాతీయఓటర్లదినోత్సవాన్నిఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సీనియర్ సిటిజన్ లను తహాసిల్దార్ దాసరిసుధా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ సుధా మాట్లాడుతూ ఓటు ప్రతి ఒక్కరి భవిష్యత్తుకు వజ్రాయుధమని, దేశ ప్రగతిని నిర్దేశించేందుకు ప్రజాస్వామ్యంలో ఓటు వినియోగం ప్రధానమైన భూమిక పోషిస్తుందన్నారు. ఓటు హక్కు మనఅందరికీ రాజ్యాంగం కల్పించిందన్నారు. ఓటు వినియోగంపై,సాంకేతిక నైపుణ్యంతో ఎలాఓటు వేయాలో ఓటర్లకు అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, బిఎల్ఓలు,విఆర్ఓలు, తదితరులు పాల్గొన్నారు

## వేల్పూరు పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

### జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ

**భీమవరం,మేజర్‌న్యూస్:**తణుకు మండలంవేల్పూరుగ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రేడ్-వన్ వి.గంగాధర్ రావు 15వ ఆర్థిక సంఘం నిధులురూ.17.90 లక్షలు సొంత ఖాతాకు మళ్లించుకున్న అభియోగంపై చేసిన ప్రాథమిక విచారణలో రుజువైన కారణంగా గురువారం జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి గంగాధర్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. గంగాధర్ రూ.17.90 లక్షల నిధులను విధివిధానాలు పాటించకుండా వారి కార్యాలయం స్వీపర్ అకౌంటుకు తొలుత మళ్లించి, తిరిగి అతని సొంత ఖాతాలో అదే మొత్తాన్ని జమ చేయించుకోవడం జరిగింది. ఈ విషయమై పంచాయతీ సర్పంచ్ ఫిర్యాదు చేయగా నరసాపురం డివిజనల్ పంచాయతీ అధికారితో విచారణజరిపి ప్రాథమిక నిర్ధారణ మేరకు విధుల నుండి సస్పెండ్ చేసి, పూర్తి విచారణకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది.



# చంద్రబాబు మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రాభివృద్ధి



## తెలుగుదేశం నాయకులు,కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజా రామ్మోహన్ నాయుడు వెల్లడి

**'యువ నాయకులు, కరుడుగట్టిన తెలుగుదేశం నేత, సేవకు ప్రతిరూపం, నారా చంద్రబాబు నాయుడు మళ్లీ సీఎం కావాలనే తపనతో ఆంధ్రాలో ఉన్నా, అమెరికాలో ఉన్నా అనునిత్యం నరసాపురం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారానికి దోహదపడుతూ, అటు టిడిపిం ఇటు జనసేన నాయకులతో సమన్వయం చేసుకుంటూ, నారా చంద్రబాబు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువగళం సారథి నారా లోకేష్‌పై ఉన్న అభిమానంతో, మదర్ థెరిస్సా స్ఫూర్తితో 'కొవ్వలి ఫౌండేషన్'ను స్థాపించి 'అవసరాలలో ఉన్న నిరుపేదలకు, మధ్యతరగతి కుటుంబాల వారికి నేనున్నానంటూ చేయూత నిస్తూ, ప్రజలతో మమేకమవుతూ, తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి అగ్ర ప్రాధాన్యతనిస్తూ కొవ్వలి యతిరాజా రామ్మోహన్ నాయుడు వడి వడిగా అడుగులు ముందుకు వేస్తున్నారు.'**



**నరసాపురం,సూర్యప్రతినిధి :** రాజకీయ మేధావి, దార్శనికుడు, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై గొప్ప విజన్ కలిగిన జాతీయ నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఐటీ పరిశ్రమకు ఆద్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ఈ ఐదేళ్లలో తీవ్రంగా అన్ని రంగాలలో నష్టపోయిన ఆంధ్ర ప్రదేశ్ తిరిగి గాడిన పడుతుందని పశ్చిమగోదావరి జిల్లాలోని నరసాపురం కు చెందిన యువనేత, తెలుగుదేశం పార్టీ నాయకులు, కొవ్వలి ఫౌండేషన్ అధినేత కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. చంద్రబాబు మళ్ళీ సీఎం అయ్యే వరకు విశ్రమించేది లేదని వివరించారు. కొవ్వలి నాయుడు 'సూర్య ప్రతినిధి'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు. రాజధాని లేని ఆంధ్రప్రదేశ్ కు అమరావతిని రాజధాని గా చేసి, అసెంబ్లీ, శాసనమండలి, రాష్ట్ర సచివాలయం,హైకోర్టు వంటి అతి ముఖ్యమైనవి ఏర్పాటు చేసి, నూతన రాష్ట్రంలో పరిపాలనకు ఉంది పలికిన నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అక్షర క్రమంలోనే కాకుండా అభివృద్ధిలోను ప్రగతి పథంలో నడిపించారు. అయితే 2019లో ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను నమ్మించి, వంచించి వైయస్సార్సీపి వైయస్ జగన్ నేతృత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, ఐదేళ్లలో అన్ని వర్గాల ప్రజలను సర్వనాశనం చేసి, అభివృద్ధి లేని రాష్ట్రంగా మార్చారని నాయుడు ఆరోపించారు. అంతేకాకుండా అమరావతి రాజధాని ని మూడు రాజధానులుగా మారుస్తానంటూ మూడు ముక్కలు చేసి రాజధాని లేని రాష్ట్రంగా తయారు చేశాడని అన్నారు. కాపులకు చంద్రబాబు ఇచ్చిన రిజర్వేషన్లు అమలు చేయలేమంటూ చేతులెత్తేసిన జగన్ ఎస్సీలకు 26 పథకాలను ఎత్తివేసి వారికి తీరని అన్యాయం చేశారని అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయలేదని, ఎస్టీలు, ముస్లిం మైనారిటీలకు తగిన న్యాయం చేయలేకపోయారని, ఫాలో అప్ ప్రజాస్వామ్య విధానాలు అమలు చేస్తూ, ప్రతిపక్షాలను అణచివేస్తూ, పోలీసు రాజ్యాన్ని కొనసాగిస్తూ, చివరకు జీవితంలో ఏ తప్పు చేయని మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుని 52 రోజులు జైల్లో పెట్టి, ఆయన తనయుడు మాజీ మంత్రి నారా లోకేష్ ని ఇబ్బందులు పెట్టి, తెలుగుదేశం నేతలపై కేసులు పెట్టి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని కొవ్వలి నాయుడు పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో, 20 ఏళ్లు వెనక్కి పోయే రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెట్టాలంటే నారా చంద్రబాబు నాయుడు గారు మరోసారి ముఖ్యమంత్రి అయితేనే అది సాధ్యమని కొవ్వలి నాయుడు స్పష్టం చేశారు.

కొవ్వలి నాయుడు చేసిన కొన్ని కార్యక్రమాలు కాగా తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలు కొవ్వలి ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు ప్రాధాన్యతతో రామ్మోహన నాయుడు నిర్విరామంగా నిర్వహిస్తున్నారు.

నరసాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి, ఫౌండేషన్ ద్వారా ప్రజలకు సేవలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. 2014 ఎన్నికలలో నరసాపురం మున్సిపాలిటీ నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో తన సోదరి రత్నమాలను పోటీలో దింపి విజయం సాధించారు. అప్పటినుండి టిడిపిలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. అనంతరం జరిగిన పరిణామాలలో పార్టీ ఇన్చార్జిగా పొత్తూరి రామరాజు , రామ్మోహన్ నాయుడు ఇద్దరు పార్టీ బాధ్యతలు భుజాన వేసుకొని పార్టీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. కొవ్వలి ఫౌండేషన్ ఏర్పాటు ద్వారా నియోజకవర్గంలో ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ ముందుకు సాగుతున్నారు. కుమ్మర వీధి కోదండ రామాలయంపునః ప్రతిష్ట, తెలగా కళ్యాణ మండపం ఆధునీకరణ కు పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేశారు. నియోజకవర్గంలో విద్య వైద్యానికి ఇబ్బంది పడే వారిని ఆదుకుంటున్నారు. మెడికల్ క్యాంపులు, వైద్యం చేయించుకోలేని వారికి ప్రతి నెల మందులు ఇవ్వడం, పూ టగడవని కొంతమంది వ్యక్తులకు నిత్యవసరాలు అందజేయటం, వికలాంగులకు ట్రై సైకిల్స్, ప్రమాదాలలో కాళ్లు, చేతులు కోల్పోయిన వారికి కృత్రిమ అవయవాలు అందించటం, ఇల్లు లేని వృద్ధులకు ఇల్లు కట్టించటం, తదితర కార్యక్రమాలు చేస్తున్నారు. ఇక పార్టీ విషయానికొస్తే త్వరలో జరగబోయే ఎన్నికల్లో జనసేనతో కలిపి విజయం సాధించడమే లక్ష్యమని రామ్మోహన్ నాయుడు అంటున్నారు. అధిష్టానం ఆదేశాలు మేరకు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి విశేషమైన కృషి చేస్తున్నారు.

**రాజకీయమే ముఖ్యం కాదు ప్రజా సేవ కూడా చేయాలనే తపన**

తనకు రాజకీయం తో పాటు ప్రజలకు సేవ చేయాలన్న తపన ఎక్కువగా ఉందని కొవ్వలి నాయుడు ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. మా పిల్లలు అమెరికాలో చదువుతున్నా వారికి కోట్లు ఇవ్వాలని కాదు. సమాజంలో ఇబ్బందులు పడుతున్న కొందరినీ ఆదుకోవాలనే లక్ష్యంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని, అందుకు మా అక్కలు, మా చెల్లెలు సహకారంతో కొవ్వలి ఫౌండేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు. పేద ప్రజలను ప్రభుత్వం ఒక్కటే ఆదుకోలేదని, తమలాంటి స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలని అన్నారు. తన తాత కొవ్వలి సోమరాజు లేసు వ్యాపారి అని, తండ్రి అయ్యన్న నాయుడు, తల్లి కృష్ణవేణి అని, తమది రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం అని వివరించారు. కాగా మొగల్తూరులో ఇద్దరు వితంతువులకు స్థానిక నాయకుడు జక్కంశెట్టి బాజీ ద్వారా ప్రతినెల పెన్షన్ ఇస్తున్నానని, నందా రామకృష్ణ అనే వ్యక్తి కుమారుడు మురళీకృష్ణ కు ఎంసీఏ చదువుకోవడానికి సహకారం అందిస్తున్నానని, పక్షవాతంతో బాధపడుతున్న మరో వ్యక్తికి వైద్యం, ఇతర సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. తన సోదరి కొవ్వలి జయలక్ష్మి సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. చాలామంది విద్యార్థులకు ఫీజులు చెల్లిస్తున్నట్లు వివరించారు. మొగల్తూరులో బ్రెయిన్ లో వచ్చిన అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నపిల్లాడిని చూసి చలించిపోయానని, అతనికి మెరుగైన వైద్య సహాయం అందిస్తున్నామన్నారు. మా నరసాపురం లోని వై ఎన్ కళాశాలలో ఇంటర్ వరకు చదివి, ఆ తర్వాత చెన్నైలో యూనివర్సిటీలో ఏరోనాటికల్ ఇంజనీరింగ్ చేశానని కొవ్వలి నాయుడు వివరించారు. 2005వ సంవత్సరం ఆగస్టు 28వ తేదీన గూట్లపాడుకు చెందిన మాజీ సొసైటీ ప్రెసిడెంట్ ఆలేటి సీతారామయ్య, అన్నపూర్ణ సత్యవతి దంపతుల కుమార్తె వెంకట శిరీషను వివాహం చేసుకున్నానని తెలిపారు. తనకు శ్రియ పాప, కార్తికేయ బాబు ఉన్నారని, అమెరికాలోని చార్లెట్ సిటీలో పాప ఇంటర్, బాబు 5 వ తరగతి చదువుతున్నారని పేర్కొన్నారు. అమెరికాలోని నార్త్ కరోలినాలో తనకు టాబ్నర్ కన్సల్టింగ్ అండ్ ప్రోడక్ట్ డెవలప్మెంట్ అనే కంపెనీ ఉందని వివరించారు. అమెరికాలోని వారితో పాటు మన ఇండియన్ లు దాదాపుగా 400 మందికి పైగా అందులో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇక రాజకీయ విషయాలు ప్రస్తావించగా, రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు సీఎం కావడం తథ్య మని, టిడిపి జనసేన ప్రభుత్వం ఏర్పాటు చేయడం అనివార్యంగా జరుగుతుందని వివరించారు. చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రానికి గత వైభవం వస్తుందని ప్రజలు నిర్ణయించుకున్నారని కొవ్వలి యతిరాజా రామ్మోహన్ నాయుడు వివరించారు. మా నరసాపురం నియోజకవర్గ ప్రజలకు, జిల్లా,రాష్ట్ర ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నానని నాయుడు పేర్కొన్నారు.





























# ఆయిల్ పామ్ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

**రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్**



**ద్వారకాతిరుమల,మేజర్న్యూస్:**ఆయిల్పామ్రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు.గురువారం ద్వారకాతిరుమల మండలం ఎం.నాగులపల్లిలో రైతు సంఘం నాయకులు పర్యటన చేసి ఆయిల్పామ్ రైతులసమస్యలనురైతులనుఅడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలు వలనఆయిల్పామ్ రైతులు నష్టపోతున్నారని చెప్పారు. 46 శాతంగా ఉన్న దిగుమతి సుంకాన్ని కేంద్రం పూర్తిగా ఎత్తివేయడం వలన క్రూడ్ పామాయిల్ దిగుమతి అవడం వలన ఆయిల్ పామ్ గెలలధరతగ్గిపోయి రైతులునష్టపోతున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. గత ఏడాది టన్ను గెలలధర రూ.23వేలు ఉండగారూ. 12,400లకు పడిపోయిందన్నారు. పెరిగిన ఉత్పత్తి ఖర్చులు రీత్యా రూ.18వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిట్టుబాటు ధర కోసం అయిల్ పామ్ రైతులు ఆందోళనలకు సమాయత్తం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘంజిల్లాసహాయకార్యదర్శికట్టా భాస్కర రావు, బోయపాటి సత్యనారాయణ, తుంపాటి మురళీ, నీలప్రోలు కృష్ణ, నల్లూరి గాంధీ, టి.సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఆశయంతో అయితే ప్రారంభించారు ఆఆశయం నెరవేరింది

**ఏలూరు నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు**



**ఏలూరు,మేజర్న్యూస్ :** ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలు ముగింపు కార్యక్రమం గురువారం స్థానిక ఏ.ఎస్.ఆర్ స్టేడియం గ్రౌండ్స్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్.ఎం.ఆర్ పెదబాబు మాట్లాడుతూ.క్రీడా నైపుణ్యం ద్వారా మన రాష్ట్రానికి గుర్తింపు తేవడం కోసం ఆడుదాం-ఆంధ్ర కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ప్రవేశపెట్టారన్నారు. సచివాలయ స్థాయి నుండి వయసుతో సంబంధం లేకుండా క్రీడా పోటీల్లో స్త్రీలు,పురుషులు ఉత్సాహంగా పాల్గొనడం ఎంతో ఆనందదాయకమన్నారు క్రీడల్లో పాల్గొన్నవారు శారీరిక ఆరోగ్యం పొందుతారు అన్నారు.మాజీ డిప్యూటీ సీఎంఏలూరు శాసనసభ్యులు ఆళ్లనాని ఆదేశానుసారం నియోజకవర్గంలో ఉన్న79 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో 14వేల914 మందిస్త్రీ,పురుషులుఈ పోటీల్లో పాల్గొన్నారు అన్నారు.నియోజకవర్గ స్థాయిలో గెలుపొందిన క్రికెట్,కబాడీ,కో-కో విజేతలకు సర్టిఫికెట్స్,నగదు బహుమతులను అందజేశారు.క్రీడాఅంబాసిడర్లు,పీఈటీలను ఈసందర్భంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్లుగుడిదేసి శ్రీనివాస రావు, నూకపేయి సుధీర్బాబు, ఈడ చైర్మన్ బుద్ధాని శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ నేరుసు చిరంజీవులు, కార్పొరేటర్లు కర్రీ శ్రీనివాస రావు,కల్వకొల్లు సాంబ,బత్తిన విజయ్ కుమార్,జనపరెడ్డి కృష్ణ హౌసింగ్ పీడీ,మున్సిపల్ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ,అదనపు కమిషనర్ సి. హెచ్ బాపిరాజు,డీఎస్డిఓ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం : తహశీల్దార్



**టి నరసాపురం,మేజర్న్యూస్ :** ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిది అని తహశీల్దార్ జె వి సుబ్బారావు తెలిపారు. టి.నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం సీనియర్ సిటిజన్ లను సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల,మత, లింగ వివక్షత లేకుండా 18సంవత్సరాలు నిండిన వారందరు ఓటు హక్కు వినియోగించు కోవాలి అన్నారు. ఓటు హక్కు సక్రమంగా వినియోగించుకుంటేనే దేశం సమగ్రాభి వృద్ధి చెందుతుంది అన్నారు. విద్యార్థులు ఓటు హక్కు ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన కలిగి వుండాలి అన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈకార్యక్రమంలో పంచాయతీల విస్తరణ అధికారి రాం ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు బివిఎల్ స్వామి, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ పుట్టాల నాగేశ్వర రావు, ఉపాధ్యాయులు ఆర్విజి కృష్ణారావు,కె కుటుంబరావు, శ్యామ్ ప్రకాష్, వీరాస్వామి,దుర్గా రావు తదితరులు పాల్గొన్నారు.

# వేలేరుపాడులో భారీగా మద్యం స్వాధీనం

**తెలంగాణ రాష్ట్రానికి చెందిన రూ.1లక్ష విలువైన 635 బాటిళ్లు పట్టివేత : ఒకరి అరెస్టు**




**వేలేరుపాడు,మేజర్న్యూస్:** ఏలూరు జిల్లాలోని వేలేరుపాడు మండలంలో భారీగా తెలంగాణ మద్యం పట్టుబడింది. జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు వేలేరుపాడులోని కట్కూరు కిరాణా షాపులో గురువారం తనిఖీలు చేపట్టిన పోలీసులు భారీగా అక్రమ మద్యం సీసాలు కనుగొన్నారు.తెలంగాణ రాష్ట్రం అశ్వారావు పేట మండలం వూట్ల పల్లి గ్రామంలోని సమక్క సారక్క బ్రాందీ షాపు నుండి తెలంగాణ మద్యం కొనుగోలు చేసినట్లు పోలీస్ల దర్యాప్తులో తేలింది.పోలీసుల కళ్ళు గప్పి మండలంలోని అంత రాష్ట్ర చెక్ పోస్టు వద్ద ఎవరూ లేని సమయంలో అక్రమ రవాణా ద్వారా అద్దె వాహనంలో మండలంలోని కట్కూరు గ్రామంలో తన కిరాణా షాపు కు తరలించి అధిక ధరలకు విక్రయాలు కొనసాగిస్తున్న కిరాణా దుకాణం యజమాని ముత్తబోయిన రాంబాబు అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు. కుక్కునూరు సీఐ శ్రీనివాస రావు తెలిపిన వివరాల ప్రకారం..కట్కూరు గ్రామానికి చెందిన మూత్తబోయిన రాంబాబు తన కిరాణా దుకాణంలో అక్రమ మద్యం కలిగి ఉన్నాడన్న సమాచారం మేరకు సిబ్బంది తో తనిఖీలు నిర్వహించామని ఈ తనిఖీల్లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన భారీ మద్యం సీసాలను పట్టుకొని ముద్దాయిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.కిరాణా దుకాణంలో మేన్షన్ హౌస్ క్వార్టర్ బాటిళ్లు 144,ఓల్డ్అడ్మిరియల్ 120,బీర్లు371బాటిళ్లను పట్టుకొని సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేశామని వివరించారు. పట్టుకున్న మద్యం విలువ మొత్తం 99వేల 4 వందల నలభై రూపాయలనిచెప్పారు.ఈతనిఖీల్లోవేలేరుపాడు యస్ఐ లక్ష్మీ నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు

## గణతంత్ర దినోత్సవ వేడుకల కవాతు రిహార్సల్స్





**ఏలూరు,మేజర్ న్యూస్ :** 75వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 26వ తేదీ శుక్రవారం ఏలూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించే 75వ భారత గణతంత్ర దినోత్సవంనకు ఏలూరు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం వద్దగల పెరేడ్ గ్రౌండ్ నందు ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం నిర్వహించే కవాతు ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఫైనల్ రిహార్సల్స్ నిర్వహించారు.సిబ్బంది మెరుగైన కవాతును నిర్వహించాలని జిల్లా ఎస్పీ సిబ్బందికి తగిన సూచనలు సలహాలను అందించినారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది నిర్వహించే కవాతు రాష్ట్రంలోనే మెరుగైనదిగా ఉండాలని ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో గౌరవాన్ని పెంపొందించే గా ఉండాలని దానికోసం ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో కవాతు నిర్వహించాలని సిబ్బందికి జిల్లా ఎస్పీ హేతువు పలికరు.

## ప్రముఖ వ్యాపారవేత్త శలా కోటి వీరయ్య మృతి



**ఏలూరు,మేజర్న్యూస్** :సభ్యులు శలా కోటి వీరయ్య గురువారం ఉదయం స్వర్గస్తులయ్యారు. కళలపట్ల,కళాకారులు పట్ల ఎంతో అభిమానం చూపి, ఎంతోమంది కళాకారులకు సహాయ సహకారాలు అందించినటువంటి గొప్ప వ్యక్తి కోటయ్య అని,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## తీగలపల్లిలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ



**టి.నరసాపురం,మేజర్న్యూస్:** టి.నర్సపురం మండలంలో నిమ్మగూడెం పంచాయితీ పరిధిలో గల తీగలపల్లీ గ్రామంలో టిడిపి ఆద్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపి ఎస్టీ సెల్ అధ్యక్షులు పొట్టా రామారావు నాయకత్వంలో నాయకులు ఇంటింటికి వెళ్ళితెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టో ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే 18ఏళ్ళు నిండిన మహిళలకు ఆడబిడ్డ నిధి ద్వారా నెలకు 15 వందలు, తల్లికి వందనం పథకంద్వారావిద్యార్థులకు15వేలు,దీపంపథకం ద్వారా ఉచితంగా 3గ్యాస సిలిండర్లు, అన్నదాతలకు ఏడాదికి 20 వేలు, నిరుద్యోగులకు నెలకు 3వేలు నిరుద్యోగభృతి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో కుంజా లోకేష్, తుట్టీ చిన్న నాగేశ్వరరావు, కుంజా వీరాస్వామి, పోట్టా సూర్యచంద్రరావు, కుంజా ఆనంద్,తాటి బాబు, కె.పెద్దబాబు, మేస రవీ, పొట్ట గంగరాజులు పాల్గొన్నారు.

## తల్లి పుట్టినరోజు - అనాధలకు బట్టల పంపిణీ

**జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్**





**జీలుగుమిల్లి,మేజర్న్యూస్:** నిరుపేదలకు సహాయం చేయడంలో నిరంతరం ముందు నిలబడే మంచి మనిషి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ అని పోలవరం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చిర్రి బాలరాజు కొనియాడారు. గడ్డమణుగు రవికుమార్ మాతృమూర్తి కీర్తిశేషులు గడ్డమణుగు శకుంతలమ్మ 86 పుట్టినరోజు సందర్భంగా అశ్వరావుపేట అమ్మ సేవాసదనం వృద్ధాశ్రమంలో వేడుకలను నిడారంబరంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పోలవరం నియోజకవర్గ ఇన్చార్జి చిర్రి బాలరాజు పాల్గొని వృద్ధులకు కొత్త బట్టలు, పళ్ళు, ఆశ్రమానికి నగదు అందజేసారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ జి ఎస్ ఎన్ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ కష్టాల్లో ఉన్న వారు గుమ్మం ముందుకు వస్తే వారి కష్టాన్ని తీర్చి పంపించే గొప్ప మనిషి గడ్డమణుగు రవికుమార్ అని కొనియాడారు. అలాగే వారి తల్లి శకుంతలమ్మ జన్మదిన వేడుకలు వృద్ధులతో అనాధలతో చేసుకోవడం చాలా సంతోషం కలిగించిందని తమ వంతు సహాయం జిఎస్ఎన్ ఫౌండేషన్ తరపున అందజేస్తానని అన్నారు. వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటున్న మా సేవాసదనం వృద్ధాశ్రమం మేనేజ్మెంట్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఓటమి భయంతో తీవ్ర నిరాశలో సీఎం జగన్

### ఏలూరు టిడిపి ఇంచార్జ్ బడేటి చంటి



**ఏలూరు కార్పొరేషన్,మేజర్ న్యూస్:** రాష్ట్రంలో దగాకోరు వైసిపి ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ బడేటి చంటి పేర్కొన్నారు. వైసిపి ఓటమి ఖాయమని తేలిపోవడంతో తీవ్ర నైరాశ్యంలో ఉన్న సీఎం జగన్మోహన్ రెడ్డి బేలతనంతో మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించడంతో పాటూ వారి సమస్యలను తెలుసుకోవడమే లక్ష్యంగా టిడిపి ఇన్‌ఛార్జ్ బడేటి చంటి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర గురువారం ఏలూరు 28వ డివిజన్ బీడీ కాలనీలో కొనసాగింది. ఈ సందర్భంగా బడేటి చంటికి ప్రజలు అపూర్వరీతిలో స్వాగతం పలికారు. ప్రతి ఇంటికీ వెళ్ళిన ఆయన వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రజలకు జరిగిన అన్యాయాలను వివరించారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. టిడిపి– జనసేన కూటమి అధికారంలోకి రాగానే ప్రజా సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ టిడిపి – జనసేన కూటమి అధికారంలోకి రాగానే ఉచిత గ్యాస్ సిలిండర్‌లు, పిల్లల చదువు కోసం తల్లికి వందనం పథకంలో ప్రతి బిడ్డకి 15వేలు, ఆడబిడ్డ నిధి కింద 15 వందల రూపాయలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటివి అమలు చేయడం జరుగుతుందన్నారు. అలాగే అన్నదాత పథకంలో రైతుకు ఏడాదికి 20వేల రూపాయల సాయం అందించనున్నట్లు చెప్పారు. ఇచ్చేది గోరంత దోచుకునేది కొండంత అన్న చందంగా రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలన కొనసాగుతోందని ఆయన ఎద్దేవా చేశారు. గంజాయి, డ్రగ్స్, నాసిరకం మద్యానికి రాష్ట్రాన్ని అడ్డాగా మార్చివేశారని ఆరోపించారు.సీఎం జగన్ ఎన్నికల ముందు తన మాయమాటలతో ప్రజలను మోసం చేసి అధికారం చేపట్టి వారిని దగా చేశారని విమర్శించారు. జగన్ పెత్తందారీ పోకడలు నచ్చక ఆ పార్టీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు బయటకు వెళ్ళిపోతున్నారని పేర్కొన్నారు. తన అహంకారంతో ప్రతిఒక్కరినీ దూరం చేసుకుంటున్న నియంత జగన్ ఆ నెపాన్ని ఇతరులపై నెట్టి ప్రజల సానుభూతి పొందాలని ప్రయత్నిస్తున్నారని, అయితే ఆయన మోసాలకు మరోసారి ప్రజలు మోసపోరన్న వాస్తవాన్ని గుర్తించాలని హితవుపలికారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో శంకుస్థాపనల హడావిడి తప్ప అభివృద్ధి మచ్చుకైనా కనిపించడం లేదని పేర్కొన్నారు. నాలుగున్నర సంవత్సరాలు ఊరికే కూర్చున్న ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో ప్రజలను మభ్యపెట్టేందుకు రోడ్లు, డ్రైన్లు అంటూ శంకుస్థాపనలు చేసి హడావిడి చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి నాగరాజు,డివిజన్ ఇంచార్జ్ తంగిరాల అరుణసురేష్,మనోహర్,కలవలపూడి చంద్రశేఖర్, వీరభక్తుల రామారావు,మచ్చా ఉమా,నక్క అప్పారావు, కృష్ణ మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడల్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఏలూరు కార్పొరేషన్,మేజర్‌న్యూస్:** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గోదావరి సమావేశపు హాలు వద్ద ఏర్పాటుచేసిన ఎన్నికల సహాయ కేంద్రం,మోడల్ పోలింగ్ కేంద్రాలను గురువారం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఎన్నికల సహాయ కేంద్రం వద్ద ఓటరు నమోదు కొరకు నిర్దేశించిన ఫారం–6, మార్పులు, చేర్పులకు సంబంధించి ఫారం–7, ఫారం – 8 లను పరిశీలించి వాటి నింపే విధానం గురించి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మోడల్ పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇవి ఎం, ఓటింగ్ కంపార్ట్మెంట్‌లను జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ కలెక్టర్, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఎస్. వెంకట కృష్ణ, గృహనిర్మాణ శాఖ పీడీ కె. రవికుమార్, డిఆర్‌డిఏ పీడీవిజయరాజు, తహసీల్దార్ సోమశేఖర్, ప్రభృతులు పాల్గొన్నారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా ఆర్టీసీ పి.ఆర్.ఓ, నరసింహారావు వ్యవహరించారు.

## ఆదివారం హంగామా..వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ భగవంత్కేసరి, డ్యాన్స్ రియాలిటీ షో సూపర్ జోడీ ప్రారంభం, జనవరి28నమీ జీ తెలుగులో!




**రాజమండ్రీ,మేజర్‌న్యూస్:** తెలుగు ప్రేక్షకులకు సరికొత్త కాన్సెప్ట్తో అలరించే జీ తెలుగు ఈఆదివారం మరింత వినోదం అందించేందుకు సిద్ధమైంది.థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్న యాక్షన్‌ఎంటర్టైనర్ భగవంత్ కేసరి సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ఈఆదివారం అంది స్తోంది. అంతేకాదు, తెలుగు ప్రేక్షకులను బుల్లితెర, వెండితెరపై అలరిస్తున్న తారలు తమ జోడీతోకలిసి జంటగా తమలోని ప్రతిభను నిరూపించుకునేందుకు సూపర్‌జోడీ వేదికను అందిస్తోంది జీ తెలుగు. నందమూరి బాలకృష్ణ హ్యాట్రిక్ హిట్ భగవంత్కేసరి ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు మరియు మెగాప్రిన్స్ వరుణ్ తేజ్ ముఖ్య అతిథిగాసూపర్ జోడిప్రారంభం, ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు, జీతెలుగులో మాత్రమే!

సక్సెస్ఫుల్ నాన్ఫిక్షన్ షోలతో అలరించిన జీ తెలుగు ఈఆదివారం సెలబ్రిటీ డ్యాన్స్ రియాలిటీ షో సూపర్ జోడిని ప్రారంభిస్తోంది. జీతెలుగులో జనవరి 28న టాలీవుడ్హీరో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ముఖ్య అతిథిగా ప్రారంభం కానున్న సూపర్ జోడీ ప్రతిఆదివారం రాత్రి 9గంటలకు ప్రసారం కానుంది. చాలా రోజుల గ్యాప్ తర్వాత ప్రముఖ యాంకర్ ఉదయ భాను జీతెలుగు సూపర్ జోడి షోతో రీఎంట్రీ ఇవ్వనున్నారు.ఈషోకి న్యాయనిర్ణేతలుగా ఎవర్గ్రీన్నటి మీనా, ప్రముఖ కొరియోగ్రాఫర్ రఘుమాస్టర్, హీరోయిన్శ్రీదేవి విజయ్ కుమార్ వ్యవహరించనున్నారు. ప్రేక్షకులను మెప్పించి బ్లాక్బస్టర్ హిట్గా నిలిచినభగవంత్ కేసరి సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా జీ తెలుగు అందిస్తోంది. అనిల్రావిపూడి దర్శకత్వంలో రూపొందినఈ సినిమా కథ జైలు నుండి విడుదలైన మాజీ పోలీస్‌అధికారి నేలకొండ భగవంత్ కేసరి(బాలకృష్ణ) పాత్ర చుట్టూ తిరుగుతుంది. ఈ సినిమాలో నందమూరి బాలకృష్ణ, కాజల్ అగర్వాల్, శ్రీలీలప్రధానపాత్రల్లో నటించగా అర్జున్ రాంపాల్, పి.రవిశంకర్, ఆర్.శరత్ కుమార్, రఘుబాబుఇతర కీలకపాత్రల్లో నటించారు.యాక్షన్, ఎమోషన్స్, కమిస్ట్రీ అన్నింటి మేళవింపుగా సాగిన భగవంత్ కేసరి సినిమా వరల్డ్ టెలివిజ న్ప్రీమియర్గా మీ జీ తెలుగులో ఈఆదివారం సాయంత్రం 5.30 గంటలకు ప్రసారంకానుంది.ఈ సందర్భంగా జీతెలుగు'బనావోబేటీకో షేర్' కాంటెస్ట్నినిర్వహించ నుంది. ఈ పోటీలో విజేతలుగా నిలిచిన వారు సర్ప్రైజ్ గిఫ్ట్ని పొందుతారు. భగవంత్ కేసరిసినిమా చూడండి.. మీరు కూడాఈపోటీలో పాల్గొనండి, మీజీ తెలుగులో!

## చిన్న వెంకన్నను దర్శించుకున్న లోకాయుక్త న్యాయమూర్తి లక్ష్మణ్ రెడ్డి దంపతులు



**ద్వారకా తిరుమల,మేజర్ న్యూస్:**ప్రసిద్ధ పుణ్యక్షేత్రంమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని గురువారం ఉదయం లోకాయుక్త న్యాయమూర్తి కుటుంబ సమేతంగా సందర్శించారు.ఈ సందర్భంగా లక్ష్మణ రెడ్డి దంపతులకు ఆలయ అధికారులు పండితులు పూర్ణ కుంభ స్వాగతం పలికారు.ముందుగా వారు ఆలయంలో వేద మంత్రోచ్చారణల నడుమ ప్రదక్షిణలు నిర్వహించి,అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకుని పూజించారు.ఆ తర్వాత ఆలయ ముఖ మండపంలో అర్చకులు వారికి స్వామి వారి శేష వస్త్రాలను కప్పి,వేద ఆశీర్వచనాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయం ఈ ఓ వేంద్ర త్రినాధరావు వారికి స్వామివారి జ్ఞాపికలను, ప్రసాదాలను అందజేశారు.

## ఆన్లైన్ ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** పాలకొల్లు నియోజకవర్గంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మాంటి స్సోరి స్కూల్ ఆధ్వర్యంలో మద్దాల వాసు ఆన్లైన్లో ముగ్గుల పోటి నిర్వహించారు, అందులో గెలిచిన విజేతలకు గురువారం విజేతలకు బహుమతులు అందజేసిన కార్య క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న న్యాయ వాది వైఎస్ఆర్సీపీ మహిళా విభాగం స్టేట్ జాయింట్ సెక్రటరీ కర్రా జయ సరిత. ఈ కార్య క్రమంలో మరొక గెస్ట్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్నేన రోజా రమణి , సూర్య కుమారి , మాంటీ స్సోరి స్కూల్ డైరెక్టర్ మద్దాల వాసు , ప్రిన్సిపాల్ వసంత లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కార్యకర్తలను సన్మానించిన జిల్లా సీఐటీయూ నాయకులు



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** స్థానిక మండల తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో గత 42 రోజులుగా అంగన్వాడి కార్యకర్తలు చేసిన సమ్మె విజయవంతమైన సందర్భంగా గురువారం జిల్లా సిఐటియు ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేసి అంగన్వాడి కార్యకర్తలు నాయకురాలు అన్నమ్మ, పుల్లమ్మ, అనురాధ, ఈశ్వం ᐟమ్మలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు రాజకుమారి,రాజ్యలక్ష్మి ప్రజాసంఘాలు సిఐటియు ఏలూరు జిల్లా కార్యదర్శి జిరాజు,ఆగిరిపల్లి మండల సిఐటియు కార్యదర్శి రాజులపాటి చంటి, సిపిఎం మండల కార్యదర్శి సాకిరి శివ నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సత్తుకోటేశ్వరావు, కుశలవ కార్మికులు అయ్యప్ప,పెద్ద ఎత్తున అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తర ప్రాంత తేలికపాటి నేలల్లో ఎఫ్‌సిజె2 నవీన పొగాకు వంగడం ఎంతో మేలు

### – ఐకార్ – సిటిఆర్ఐ సంస్థ డైరెక్టర్ డాక్టర్ మాగంటి శేషు మాధవ్ వెల్లడి.



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:**ఉత్తర ప్రాంత తేలికపాటి నేలల్లో పొగాకు వంగడం ఎఫ్‌సిజెటు నవీన వంగడం రైతులు పండించే సిహెచ్ 3 కంటే అధిక దిగుబడినిస్తుందని ఐకార్ సిటిఆర్ఐ సంస్థ డైరెక్టర్ డాక్టర్ మాగంటి శేషు మాధవ్ పేర్కొన్నారు. గురువారం జీలుగుమిల్లి సిటిఆర్ఐ రీసెర్చ్ స్టేషన్‌లో ఐఆర్‌సి మీట్ నిర్వహించారు. ఈ మీట్లో సిటిఆర్ఐ హెడ్స్ ప్రధాన శాస్త్రవేత్తలు శాస్త్రవేత్తలు రీసెర్చ్ స్టేషన్లో జరిగే పలురకాల పరుశోధనలపై కూలంకశంగా చర్చించారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ డాక్టర్ శేషు మాధవ్ మాట్లాడుతూ ఎఫ్‌సిజెటు నవీన రకం ప్రస్తుతం రైతుల పండిస్తున్న వంగడాలు మరియు సిహెచ్ 3 వంగడం కంటే మెరుగైన పనితీరు చూపటమే కాకుండా ఎక్కువ ఆకులు వచ్చి రైతుకు అధిక దిగుబడిని ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే ఇక్కడ జరుగుతున్న వంగడాల పరిశోధనలలో వాటి వివిధ దశలలో ఫలితాలు రైతులకు ఆర్థికలబ్ధిచేకూర్చే వాణిజ్య పంటలైన మిర్చి పసుపు విలువ ఆధారిత ఉత్పత్తుల వివరాల గురించి శాస్త్రవేత్తలలో చర్చించి తీసుకోవలసిన తదుపరి చర్యలను శాస్త్రవేత్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రీచార్జ్ హెడ్స్ డాక్టర్ సరళ, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ ఎల్ కె ప్రసాద్, సిటిఆర్ఐ జీలుగుమిల్లి హెడ్ డాక్టర్ వై సుబ్బయ్య, డాక్టర్ కస్తూరి కృష్ణ, శాస్త్రవేత్తలు, సిబ్బంది రమేష్, సింహాచలం పాల్గొన్నారు.




# యువత చేతిలో దేశ భవిష్యత్

## ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**పెదపాడు,మేజర్‌న్యూస్:** దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని ప్రలోభాలకు లొంగకుండా వజ్రాయుధం లాంటి ఓటు హక్కు వినియోగించుకోవాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. పెదపాడు మండలం వట్లూరులోని రామచంద్ర ఇంజనీరింగ్ కాలేజీలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం బిజెవైఎం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న నమో నవ మత్ధత సమ్మేళనం కార్యక్రమం ( తొలిసారి ఓటు వినియోగించుకునే ఓటర్లతో సమావేశం) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గారపాటి సీతారామాంజనేయ చౌదరి మాట్లాడుతూ ప్రతి పౌరుడు తమ బాధ్యతను సమగ్రంగా నిర్వర్తించేందుకు, ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రతినబూనాలనియువఓటర్లకు మార్గనిర్దేశం చేశారు. భారతదేశ అభివృద్ధియువతచేతిలోనే ఉందని, ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా సమాజాభివృద్ధికి, దేశాభివృద్ధికి పాటుపడే వాళ్ళకి తమ ఓటు వేసి మద్దతుగా నిలవాలని గారపాటి చౌదరి విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రపంచంలో అతి పెద్దదైన భారత ప్రజాస్వామ్య సౌధానికి ఓటు హక్కే ఆయువు పట్టు అని ఓటు వేయడం మన హక్కు మాత్రమే కాదు బాధ్యత కూడా అని ఆయన అన్నారు.ఓటు హక్కు ద్వారా తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకునే సదవకాశాన్ని ప్రతి యువఓటరువినియోగించుకోవాలనిరామచంద్ర ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్‌వెలమ శ్రీనివాసరావు అన్నారు.అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ యువ ఓటర్లతో వర్చువల్ విధానం ద్వారా చేసిన ప్రసంగాన్ని ఎల్‌ఈడి స్క్రీన్ పై లైవ్‌లో విద్యార్థులతో కలిసి వీక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు అడబాక నాగసురేష్, ఎన్‌ఎస్‌ఎస్ అధికారి కుమార్, కాలేజీ డిన్ సుబ్రమణ్య శర్మ, ప్రసూన, రఘు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం -ప్రభుత్వ విప్ ముదునూరి




**మొగల్తూరు,మేజర్‌న్యూస్:** నియోజకవర్గం అభివృద్ధి ప్రధాన లక్ష్యం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద రాజుఅన్నారు.గురువారం మండలంలోని కేపీపాలెం నార్త్ ,సౌత్, పేరుపాలెం నార్త్, సౌత్, గ్రామాల్లో రూ:2 కోట్ల78 లక్షల86 వేలు ఖర్చుతో కూడిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలును ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు రాష్ట్ర ప్రభుత్వ ప్రసాదరాజు చేశారు. కేపీ పాలెంనార్త్‌లో రూ:21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ:20.80 లక్షలతో నిర్మించిన వైయస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్, బొక్క గూడెంలో రూ :5 లక్షలతో నిర్మించిన స్లాబ్ కల్వర్టు, ఇందిరమ్మ కాలనీలో రూ.10లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్, ప్రారంభోత్సవాలు, కేపీ పాలెం నార్త్ లో రూ: 47.60 లక్షలతో నిర్మించే మంచినీటి సరఫరా అభివృద్ధి పనులు, కేపీ పాలెం సౌత్ లో రూ: 90 లక్షలతో నిర్మించే మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్ పైపులైను, పేరుపాలెం సౌత్‌లో రూ: 36.6 లక్షలతో నిర్మించే మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్ పైపులైను, పేరుపాలెం నార్త్‌లో రూ 47.60 లక్షలతో నిర్మించే మంచినీటి సరఫరా అభివృద్ధి పనులు శంకుస్థాపనలు చేశారు అనంతరం పేరుపాలెం నార్త్, సౌత్, కేపీ పాలెం నార్త్,సౌత్, కాళీపట్నం ఈస్ట్, వెస్ట్, పాతపాడు, జగన్నాధపురం, కోమటి తిప్ప, వారతిప్ప, మోడీ గ్రామాలకు సంబంధించి పేరుపాలెం సెంటర్ సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన వైయస్సార్ ఆసరా నాలుగవ విడత పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మలకు చెక్కు పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం పేద మహిళలు ఆర్థిక స్థితిగతులు మారాలని ఇచ్చిన మాట ప్రకారం అనుకున్న సమయానికి ప్రతి సంక్షేమ పథకమును అర్హులైన వారికి నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా 10 గ్రామాలకు చెందిన775గ్రూపులు 7803 సభ్యులకు సంబంధించి రూ:8.39,కోట్లు రూపాయల నమోనా చెక్కును మహిళకు అందించారు. మొత్తంమండలంలో 1566 గ్రూపులు15,642 సభ్యులకు 17.12 కోట్లు రూపాయలు 1 విడతకు జమ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.నాలుగు విడతలకు రూ:68 కోట్ల 48 లక్షలు మండలం మొత్తం పొదుపు సంఘం సభ్యులకు జమ చేయడం జరిగిందని ఆయన అన్నారు.చిరు వ్యాపారస్తులకి జగనన్న తోడు అమ్మ ఒడి ,రైతు భరోసా, కాపు నేస్తం, కులవృత్తులు వారికి ఆర్థిక ఇబ్బందులు మెరుగు పరచు కోవటానికి ప్రభుత్వం సహాయం చేస్తుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి వ్యత్యాసం గమనించాలని. సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు కూడా అధిక ప్రాధాన్య ఇస్తున్నామని ఆయన అన్నారు. ఇప్పటికే నియోజక వర్గంలో కోట్లాది రూపాయలతోరోడ్లుపూర్తి చేసుకున్న మన్నారు. గ్రామాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని శివారు ప్రాంతాల వరకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించుటకు పైప్ లైన్లు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తిరుమని బాపూజీ, అందే భుజంగరావు, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు,కర్రీఏసు, పోతులరమేష్. జిల్లా మత్స్యకారసంఘం అధ్యక్షులు అంద్రాజు చల్లారావు,పాల రాం బాబు, తిరుమాని విజయలక్ష్మి, కడలి సోంబాబు, కొల్లా బత్తుల రవి, కటికల సూర్యారావు, కందులుపాటి రాజేశ్వరరావు,లోకంనాని, పాల్గొన్నారు.



# 30లక్షల నిధులతో సిసి రోడ్లు..ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు

కైకలూరు, మేజర్‌న్యూస్: శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు ఈ రోజు కైకలూరు మండలం ఆటపాక గ్రామంలో 30 లక్షల నిధులతో (జిల్లా పరిషత్ -10 లక్షలు, మండల ప్రజా పరిషత్ -10 లక్షలు, ఏంపి లాడ్స్ -10లక్షలు) మంజూరై నిధులతో నిర్మాణం చేపట్టబోతున్న సీసీ రోడ్ల పనులకు కొబ్బరికాయ కొట్టి లాంచనంగా ప్రారంభించారు. త్వరితగతిన నిర్మాణం పూర్తి చెయ్య వలసిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం సర్పంచ్ తలారి మణిజాన్, ఉపసర్పంచ్ బావిశెట్టి నాగేశ్వరరావు, కన్నా రమేష్, ఎస్సి ఎస్టి సెల్ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు కూనవరపు సతీష్, నిమ్మలసాయి,కుమ్మరిగుంట మదన్, పిల్లనగ్రోవి రఫాయిల్, మాజీ సర్పంచ్ కొదమల సురేష్, పంచాయతీ రాజ్ ఏఈ, తదితరులు పాల్గొన్నారు.


యేసయ్య అతి పరిశుద్ధమైన నామమునకు మహిమ కలుగును గాక!
సంగీతము దేవునికి ఇష్టమైన నైవేద్యము.
అందుకే మన ఆరాధనలో సంగీతము ముఖ్యపాత్ర వహిస్తుంది. ఆమెన్
అహరోను మ్యూజిక్ ఇన్‌స్టిట్యూట్
లోబ్రిడ్జి దగ్గర, వసంత్ మహల్ రోడ్డు, ఏలూరు - 2
సెల్ : 99660 34777, 70950 34777
అందరికీ ఒక శుభవార్త!
ఇప్పుడు మన ఏలూరులో
అహరోను మ్యూజిక్ ఇన్‌స్టిట్యూట్
స్థాపించియున్నారు.
మీరు దేవునికి సంగీత పరిచర్య చేయాలని ఆశ పడుచున్నారా?
అయితే మమ్ములను సంప్రదించగలరు.
హాస్టల్ సౌకర్యం కలదు.
అహరోను గారిచే 6 నెలల పాటు
శిక్షణ ఇవ్వబడును.
తదుపరి మీరు
దేవుని సంగీత పరిచర్య
చేయవచ్చును.
ప్రతి ఆదివారం, మంగళవారం, గురువారం క్లాసులు జరుపబడును.
సాయంత్రం 5 గం॥ల నుండి రాత్రి 9 గం॥ల వరకు

తల్లిదండ్రులకు, అధ్యాపకులకు, విద్యార్థినీ, విద్యార్థులకు భారత గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
ఎం.నాగార్జున M.H.R.M(M.S.W), ఛైర్మన్ & డైరెక్టర్
శ్రీ చలపతి కాలేజ్
డిస్టెన్స్ ఎడ్యుకేషన్ Centre Code : 130
ఆచార్య నాగార్జున యూనివర్సిటీ సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్
సెయింట్ ఆన్స్ ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ రోడ్డు, బిషప్ హౌస్ దగ్గర,
కట్టా సుబ్బారావు తోట, ఏలూరు - 534003
సెల్ : 9705997268, 9490923766
Corses offered :
B.A, B.Com, B.B.A, B.Sc, B.L.ISc, M.A, M.Com, M.Sc, M.B.A, M.C.A, M.L.Isc, P.G DIPLOMO

గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలతో..
Sip n Snacks పారడైజ్
వెజ్ & నాన్ వెజ్ ఫుడ్ కోర్ట్
వెజ్ & నాన్‌వెజ్ స్నాక్స్, కేక్స్,
పేస్ట్రీస్, పిజ్జా, బర్గర్, బిస్కట్స్,
కూల్‌డ్రింక్స్, ఐస్‌క్రీమ్స్ లభించును.
లాట్ మొబైల్స్ క్రింద, ఆర్.ఆర్.పేట, ఏలూరు - 534002.
సెల్ : 63005 60986

తల్లిదండ్రులకు, అధ్యాపకులకు, విద్యార్థినీ, విద్యార్థులకు
భారత గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
శ్రీ వైష్ణవి జూనియర్ కాలేజ్
C.CODE - 04146
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సంస్థ
హోటల్ గ్రాండ్ ఆర్య రోడ్డు, ఎన్.ఆర్.పేట, ఏలూరు - 534006
ఫోన్ : 95020 73316, 80993 41109
Courses :
M.P.C, Bi.P.C, M.E.C, C.E.C, H.E.C.
దూర ప్రాంతాల వారికి హాస్టల్ వసతి కలదు